Namasthe Telangana    01-07/12/15

# కోఠి-పుత్లిబౌలి లైన్ క్లియర్

- మెట్రో కారిడార్-2కు వీడుతున్న చిక్కుముడులు
- బడిచౌడి, సుల్తాన్‌బజార్ సమస్యకు నూతన ప్రతిపాదన
- వ్యాపారులకు నష్టం కలగకుండా హెచ్ఎంఆర్ చర్యలు



కోఠి ప్రధాన రహదారి

మెట్రో కారిడార్-2లో అత్యంత క్లిష్టమైన సమస్యకు చిక్కుముడి వీడింది. కోఠి ఆంధ్రాబ్యాంక్ -పుత్లిబౌలి మార్గంలో మెట్రోలైన్‌కు వ్యాపారుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. ట్రేడర్స్ జేఏసీతో హెచ్ఎంఆర్ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపి.. 100 ఫీట్లకు బదులుగా 80 ఫీట్ల వరకే ఆస్తుల సేకరణకు ఓకే చెప్పారు. ఈ ప్రతిపాదనకు ట్రేడర్స్ జేఏసీ అంగీకరించడంతో.. బారికేడింగ్ వేసి పనులను పరుగులు పెట్టించడానికి హెచ్ఎంఆర్ అధికారులు రెడీ అవుతున్నారు. దీనికితోడు చారిత్రక సుల్తాన్‌బజార్ మార్కెట్‌కు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మెట్రో అధికారులు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వ్యాపారులకు 90శాతం నష్టం కలుగకుండా పనులు చేపట్టాలని యోచిస్తున్నారు. దీంతో ఈ మార్గంలో సమస్య దాదాపు పరిష్కారమైనట్లేనని భావిస్తున్నారు.

-నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో